సామాజిక, రాజకీయ, సినీ వారపత్రిక
చరిత్ర
నిన్న జరిగింది నేటి 'చరిత్ర' - నేడు జరిగేది రేపటి 'చరిత్ర'

TS-20-0147370

# మన మాట

TELANAGANA సంపుటి 7 సంచిక 209

ప్రతి పదం ప్రజల పక్షం

S tv SANDESH
ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది

శుక్రవారం | 23 జనవరి | 2026 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA



## నిజాంపేటలో నిలువెత్తు సేవకు ప్రతిరూపం

# పద్మప్రసాద్



గ్రామీణ నేపథ్యం నుంచి నగర జీవితం వరకూ...

ప్రజాసేవే శ్వాస - రాజకీయం తన ధ్యాస

ప్రజాసేవ నుంచి ప్రతినిధిగా పయనం

ఒక్కడుగా వచ్చి బాల్యం లో బావగారి ఇంట్లో ఉండి

చదువు నిలిపేసిన దైన్యం

ఉపాధి వేటలో 800 రూపాయల తొలి జీతం

అంచెలంచెలుగా సాగిన ఉద్యోగ ప్రయాణం

స్వశక్తితో 50వేల వేతనం దాకా ఎగబాకిన ధైర్యం

ఉద్యోగం నుంచి పట్టుదలతో యజమానిగా ప్రస్థానం

వ్యాపారాన్ని కూడా సేవగా మార్చిన చాతుర్యం

ఇవన్నీ జీవితంలో చవి చూసిన ఎత్తుపల్లాలకు, సుడిగుండాలకూ, అంతిమంగా ప్రజాసేవే లక్ష్యంగా సాగించిన ప్రయాణానికి సజీవ సాక్ష్యాలు. ఓ నవలలో కలంతో మార్చిన కథానాయకుడి చరిత్రో, ఒక సినిమాలో రంగుల హరివిల్లులు నింపేసిన హీరో జీవితమో కాదు ఇది. నిజ్జంగా నిజ జీవితంలో ఒక యోధుడు సాగించిన ప్రయాణం. అవసరానికి చదువు మధ్యలోనే ఆపేసిన పరిస్థితులనుంచి.. సమాజంలో నలుగురికి నేనున్నాననే భరోసా ఇస్తోన్న పరిణామాల దాకా.. ఒక సాహసికుడి యాత్ర ఇది. అతనే పద్మ ప్రసాద్.హైదరాబాద్ శివారులోని నిజాంపేట. ఐటీ ఉద్యోగులతో నిండిన ఆధునిక కాలనీలు, హైటెక్ ఆఫీసులు, అపార్ట్మెంట్లు ఒకవైపు.. రోడ్ల గుంతలు, డ్రైనేజీ పొంగిపొర్లే దారులు, ట్రాఫిక్ అవస్థలు మరోవైపు.. ఇలాంటి విభిన్న వాతావరణం మధ్య, ప్రజల సమస్యలను రోజూ గమనిస్తూ, వాటి పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు పద్మ ప్రసాద్. హైదరాబాద్ రాజకీయాల్లో మాటలకంటే పనితో గుర్తింపు తెచ్చుకున్న కొద్ది మంది నేతలలో పద్మ ప్రసాద్ ఒకరు. పేరు పెద్దగా వినిపించకపోయినా, నిజాంపేట ప్రాంతంలో ఆయన చేసిన సేవా కార్యక్రమాలు, ప్రజలతో కలిసి మెలిసి నడిచిన, నడుస్తోన్న ప్రయాణం ఆయనను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ఈ ప్రాంతంలో మమేకమైన మూడు దశాబ్దాల జీవితం, ఎన్నో అవమానాలను ఎదుర్కొన్న అనుభవం, అంతకన్నా ఎక్కువగా ప్రజల బాధలను దగ్గరగా చూసిన, చూస్తోన్న ప్రస్తుత కాలం. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కార్పొరేటర్గా పోటీ చేయాలనే పద్మ ప్రసాద్ నిర్ణయం వెనుక కేవలం రాజకీయ ఆకాంక్ష మాత్రమే కాకుండా ఇవన్నీ ఇమిడి ఉన్నాయి. ఒక రాజకీయ నాయకుడిగా మాత్రమే కాదు.. సేవానిరతి కలిగిన కార్యకర్తగా ఉద్యోగం ద్వారా ఒక ఊతం పట్టుకొని, వ్యాపారం ద్వారా తన జీవితాన్ని నిలబెట్టుకుని, సేవ ద్వారా ప్రజల హృదయాలను గెలుచుకున్న వ్యక్తిత్వం ఆయనది.









### గ్రామీణ నేపథ్యం నుంచి నగర జీవితం వరకూ...

ఆంధ్రప్రదేశ్లోని తూర్పుగోదావరి జిల్లా అమలాపురం సమీపంలోని కందికుప్ప గ్రామంలో 1982లో పద్మ ప్రసాద్ జన్మించారు. ఆయన తల్లిదండ్రులది సాధారణ వ్యవసాయ కుటుంబం. బాల్యం మొత్తం గ్రామంలోనే గడిచింది. ఐదో తరగతి వరకూ స్వగ్రామంలోనే చదువుకున్నాడు. చదువు నిమిత్తం 1992లో హైదరాబాద్కు రావడం పెదనాన్న గారి ఇంట్లో చదువుతూ ప్రసాద్ జీవితంలో పద్మప్రసాద్ జీవితంలో మొదటి మలుపు. అయితే, నగర జీవితం అంత సులువు కాదు. ఒక ప్రమాదం కారణంగా మళ్లీ అమలాపురం వెళ్లాల్సి వచ్చింది. అక్కడే ఏడో తరగతి నుంచి పదో తరగతి వరకూ చదువు పూర్తిచేశారు. ఆ తర్వాత మళ్లీ 1996 హైదరాబాద్ తిరిగివచ్చారు. అక్క బావ గార్ల సహకారంతో ఉద్యోగ వేటలో పడ్డారు తనను ఉన్నత చదువులు చదివించాలని తండ్రి ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. మంచి స్కూల్ లో చదివించాలన్న ఆశతో పలు స్కూళ్లు మార్పించారు. దీంతో, చదువులో స్థిరత్వం లేకుండా పోయింది. 'మా నాన్న గారికి నన్ను బాగా చదివించాలనే తాపత్రయం.. ఒక స్కూల్, ఇంకో స్కూల్.. అలా మార్పులతో చదువులో బ్రేక్లు' అని ఆయన గుర్తు చేసుకుంటారు. అదే సమయంలో ఉద్యోగం చేయాల్సిన అవసరాన్ని గుర్తుచేశాయి. ఆ క్షణమే జీవితాన్ని తన కాళ్లపై నిలబెట్టుకోవాలనే నిర్ణయం తీసుకున్నారు పద్మప్రసాద్. ఇక, అక్కడితో చదువు ముగిసింది. కానీ, అసలు జీవితం అప్పుడే మొదలైంది.

# వ్యాపారంగా కాదు.. సేవకు అడ్రస్‌గా మెడికల్ షాప్



## రూ.800 నుంచి రూ.50 వేల దాకా ఎదిగిన ఉద్యోగ పయనం

1997లో హైదరాబాద్లో పద్మప్రసాద్ మొదటి ఉద్యోగంలో చేరాడు. అప్పుడు జీతం కేవలం 800 రూపాయలు. కానీ, ఆశ మాత్రం పెద్దది. శ్రీగిరి ఎంటర్ప్రైజెస్ వేములపల్లి అండ్ కంపెనీ జిన్నారం హైదరాబాద్ పాలిమర్స్, పెన్నార్ ఇండస్ట్రీస్, ఐటిడబ్ల్యూ సిగ్నోడ్, జానకి ఫీడ్స్ వంటి వివిధ కంపెనీల్లో పనిచేశారు. అలా.. అనుభవం సంపాదించడంతో పాటు.. తన గురువులు చెలిమెడ మధుసూదన్ రావు దయాసాగర్ రావు కె సాంబశివరావు క్రమశిక్షణ, బాధ్యత నేర్చుకున్నారు. ఆయన చిత్తశుద్ధి, ఉద్యోగంపై ఉన్న శ్రద్ధ, పనిలో ఏకాగ్రత, ఉన్నతంగా ఎదగాలనే పట్టుదల వంటి లక్షణాలు ఆయన జీతంపై ప్రభావం చూపించాయి. కాలక్రమంలో అలా.. పద్మప్రసాద్ జీతం 20 వేల నుంచి 30వేలకు, 30 వేల నుంచి 50 వేల రూపాయల వరకూ అలా..పెరుగుతూ పోయింది. కానీ, చేస్తున్న



పనిలో నైపుణ్యం పెంచుకున్నా, ఏటికేడూ జీతం పెరుగుతున్నా.. ఉద్యోగం ఆయనకు తృప్తి ఇవ్వలేదు. 'మరో పది మందికి తానే ఉపాధి కల్పించాలి' అనేది ఆయన ఆలోచన. తన మనసులో ఆ ఆకాంక్ష బలంగా నాటుకుపోయింది. అదే ఆయనను వ్యాపారం దిశగా నడిపించింది. మొదట స్క్రాప్ బిజినెస్ పెట్టారు. ఆ తర్వాత క్రమంగా రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టారు. వ్యాపారం అంటే లాభం మాత్రమే కాదు.. బాధ్యత కూడా అన్న దృక్పథం అప్పుడే ఆయనలో ఏర్పడింది.





నిజాంపేట బాలాజీ హిల్స్లో 2010లో మెడికల్ షాప్ ప్రారంభించారు పద్మప్రసాద్. ఇది ఆయన జీవితంలో కీలకమైన అధ్యాయంగా చెప్పుకోవచ్చు. పద్మ ప్రసాద్ దృష్టిలో మెడికల్ షాప్ ఒక వ్యాపారం కాదు.. ప్రజల ప్రాణాలతో ముడిపడి ఉన్న ఒకరకమైన సేవ. 'మెడికల్ షాప్ని నేను వ్యాపారంగా కాదు.. ఒక బాధ్యతగా చూశాను.' అంటారు పద్మప్రసాద్. అర్ధరాత్రి రెండు గంటలైనా, తెల్లవారు జామున మూడు గంటలైనా సరే.. ఎవరైనా అవసరం అయి తలుపు తడితే చాలు.. లేచి మందులు ఇచ్చేవారు. డబ్బులున్నాయా, లేవా అన్నది ముఖ్యం కాదు. అవసరం ఉంటే ముందుగా మందు అందించడమే లక్ష్యం. డబ్బులు లేని వారికి ఉచితంగానే అవసరమైన మందులు ఇచ్చేవారు. ఆయనతో పాటు.. ఆయనకు సహకరించిన డాక్టర్లు స్వామినేని వెంకటేశ్వరరావు కూడా అదే భావంతో సేవ చేశారు. అలా.. పగలు, రాత్రి తేడా లేకుండా సేవ చేశారు. ఏకంగా 13 సంవత్సరాల పాటు ఈ మెడికల్ షాప్ ద్వారానే నిజాంపేట ప్రజలతో ఆయనకు బలమైన అనుబంధం ఏర్పడింది. ఈ మెడికల్ షాపు ద్వారా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారు.



## సేవ నుంచి రాజకీయాల వైపు అడుగులు

ప్రజల నుంచి ఆదరాభిమానాలు సరే.. 'ఆ ప్రజల కోసం, మనం ఉండే కాలనీ కోసం ఏదైనా చేయాలి' అన్న ఆలోచన పద్మ ప్రసాద్ను వెంటాడింది. అంతేకాదు.. కాలనీలో రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు వంటి సమస్యలు చూసినప్పుడు 'ఇవి మార్చాలంటే రాజకీయాల్లోకి రావాల్సిందే' అన్న భావన కూడా బలపడింది. అందుకే అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలో చేరారు. సాధారణ కార్యకర్తగా ఉంటూనే డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి వంటి పలువురు ముఖ్య నేతలతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. రోడ్లు వేయించడం, డ్రైనేజీలు నిర్మించడం, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేయడం వంటి పనుల్లో ముం దుండి పనిచేశారు. కాలనీకి అవసరమైన మౌలిక సదుపాయాల విషయంలోనూ పార్టీ నేతలు, అధికారు లతో మాట్లాడి పనులు చేయిం చారు. ఈ క్రమంలో కాలనీ వాసుల నుంచి 'మీరు రాజకీయాల్లోకి రావాలి - మీరు రాజకీయాల్లోకి వస్తే ఇంకా ఎక్కువ చేయగలు గుతారు' అన్న ఒత్తిడి పెరిగింది.





## ఆశ, త్యాగం.. ఆపై అవమానం

2019లో నిజాంపేట పంచాయతీ మున్సిపల్ కార్పొరేషన్గా మారింది. 12వ డివిజన్ నుంచి పోటీ చేయాలని పద్మ ప్రసాద్ ఆశించారు. ఈ విషయం ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సహా ముఖ్యనేతల దగ్గరికి చేరింది. స్థానికుల మద్దతు కూడా పద్మప్రసాద్కే ఉంది. కానీ, నామినేషన్ వేయబోయే చివరి నిమిషంలో వాళ్లంతా కలిసి ఓ సందేశం పంపించారు. ఎన్నికలు పూర్తయిన తర్వాత కో-ఆప్షన్ మెంబర్గా అవకాశం కల్పిస్తామని, ఎన్నికల్లో పోటీ చేయొద్దని వారించారు. ఎందుకంటే పద్మ ప్రసాద్కు ఉన్న ప్రజాదరణ చూస్తే.. ఇండిపెండెంట్గా పోటీ చేసినా అవలీలగా గెలిచే పరిస్థితి ఉంది. పార్టీ అభ్యర్థి ఓటమి ఖాయమని ముఖ్యనేతలందరికీ తెలిసిపోవడంతో.. ఆఖరి క్షణంలో అడ్డుకున్నారు. దీంతో, పార్టీ పెద్దల మాట గౌరవించి పద్మప్రసాద్ పోటీ నుంచి తప్పుకున్నారు. తన నామినేషన్ ఉపసంహరించుకున్నారు. ప్రజా ప్రతినిధులకు, పార్టీ నేతలకు ఇచ్చిన మాట కోసం పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పద్మ ప్రసాద్ విపరీతంగా కృషి చేశారు. బరువు బాధ్యతలు తన భుజ స్కంధాలపై వేసుకొని చివరకు తాము అనుకున్న పార్టీ అభ్యర్థిని గెలిపించారు. కానీ, ఎన్నికల తర్వాత పరిస్థితి తారుమారైంది. పెద్దలు ఇచ్చిన మాట నీటి మూటగా మారిపోయింది. హామీ ఇచ్చిన పెద్దలందరూ దానిని మర్చిపోయారు. ఎన్నికల తర్వాత గెలిచిన నాయకుడు తనను పూర్తిగా దూరం పెట్టాడు. అంతేకాదు.. పద్మ ప్రసాద్ను రాజకీయంగా అణగ దొక్కే ప్రయ త్నాలు కూడా మొదలయ్యాయి. ఈ ఎన్నికల సమయంలోనే పద్మ ప్రసాద్ తండ్రికి హార్ట్ అటాక్ వచ్చి బైపాస్ సర్జరీ జరిగింది. ఆపరేషన్ జరుగుతున్నప్పుడు కూడా తండ్రి వద్దకు వెళ్లకుండా పార్టీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేశారాయన. పార్టీ కోసం, ఇచ్చిన మాటకోసం అంత నిబద్ధతతో వ్యవహరించారు. కానీ, ఆ త్యాగానికి కనీస కృతజ్ఞత కూడా దక్కలేదు. కనీసం ఇంత త్యాగం చేసినా.. గెలిచిన తర్వాత ఆ కార్పొరేటర్ గానీ, పార్టీ ముఖ్యనే తలు గానీ కనీసం పరామర్శించిన దాఖలాలు కూడా లేకుండా పోయాయి. ఈ పరిణామం తన జీవితంలో మర్చిపోలేని రాజకీయ గాయం అని పద్మ ప్రసాద్ బాధాతప్త హృదయంతో ఆ చేదు జ్ఞాపకాలను నెమరు వేసుకుంటారు. ప్రజల ఆదరణ చూసి, ఓటర్ల మద్దతు చూరగొని, పదవిపై ఆశలు పెట్టుకుంటే... పార్టీ పెద్దల మాట విని ఎవరూ చేయని త్యాగం చేస్తే.. చివరకు అది రాజకీయ గాయంగా మిగిలిందని గద్గద స్వరంతో చెబుతారు. మొత్తానికి ఈ అనుభవం పద్మ ప్రసాద్ జీవితంలో మర్చిపోలేని బాధాకర అధ్యాయంగా మిగిలిపోయింది.







## కొత్త మార్గం - బీజేపీలోకి ప్రవేశం

ఈ చేదు అనుభవాల తర్వాత పద్మ ప్రసాద్ తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. ఇంతకాలం సొంత పనులను, సొంత ఫ్యామిలీని కూడా కాదనుకొని.. పార్టీ కోసం, తాను నమ్మిన నాయకుల కోసమే అంతా ధారపోస్తే.. నమ్మించి నట్టేట ముంచిన వైనంపై తెగ బాధ పడిపోయారు. అయితే, వాళ్లముందే ఎదురు నిలిచి ప్రజాసేవలో వాళ్లను ఓవర్ టేక్ చేసి మరీ దూసుకెళ్లాలని డిసైడయ్యారు. అంతే... 2024 ఏప్రిల్ 28వ తేదీన ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, అప్పటి ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రరావు, ఈటెల రాజేందర్, డాక్టర్ మల్లారెడ్డి కొల్లి మాధవి ఎమ్మెస్ వాసు సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఏదో అప్పటిదాకా ఉన్న పార్టీ నేతలపై కోపంతోనో, అలిగో పార్టీ మారి సైలెంట్గా ఊరుకోలేదు. అదే సమయంలో జరిగిన మల్కాజ్గిరి లోక్సభ ఎన్నికల్లో ఎంపీగా బీజేపీ నుంచి ఈటెల రాజేందర్ గెలుపుకోసం పనిచేశారు. ఈటల రాజేందర్ విజయంతో తానూ భాగస్వామిగా మారారు.





### పార్టీ మారినా.. స్వభావం మారలేదు - సేవ ఆగలేదు

అంతకుముందు పార్టీలో నాయకులు, గెలిచిన వాళ్లు తన మనసుకు చేసిన గాయంతో మనస్తాపంతో పార్టీ మారారు. కానీ, సహజంగా తాను కొనసాగించే ప్రజా సేవను మాత్రం ఆపలేదు. ఇంకా పెంచారు. భారతీయ జనతా పార్టీలో చేరిన తర్వాత కూడా తన దృష్టి పదవులపై కాదని, ప్రజా సమస్యలపైనే అని చెప్పుకోలేదు. ఆచరణలో చేసి చూపించారు.









# కరోనా సేవల కాలం
# రాజకీయ పదవికంటే గొప్ప ఆనందం







కరోనా లాక్డౌన్ సమయంలో పద్మ ప్రసాద్ చేసిన సేవలు ఇప్పటికీ నిజాంపేటలో స్థానికులు గుర్తు చేసుకుంటారు. ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాకుండా.. ఉత్తర భారత దేశానికి చెందిన ఉత్తర ప్రదేశ్, బీహార్, ప్రదేశ్, మహారాష్ట్ర తదితర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కూలీలు, రోజు కూలీ మీద జీవించే కుటుంబాలు, ఆ ప్రాంతంలో ఉన్న వాళ్లందరికీ కరోనా సమయంలో ఆకలి బాధను తప్పించారు పద్మ ప్రసాద్. సుమారు మూడు నెలల పాటు అలాంటి కుటుంబాలకు నిత్యం అన్నదానం చేశారు. వీలును బట్టి, అవకాశాన్ని బట్టి అన్నం, బిర్యానీలు అందించారు. అంతేకాదు.. కిరాణా సరుకులు, కూరగాయలు, పండ్లు, మందులు.. ఇంటింటికీ అందించారు. కరోనా లాక్డౌన్ చెక్ పోస్టుల్లో పోలీసులు ఆపిన సందర్భాల్లో కూడా తన మెడికల్ షాపు కార్డు చూపించి, అత్యవసర సేవల్లో ఉన్నానంటూ వివరించి తాను చేస్తున్న ప్రజా సేవ కొనసాగించారు. 'ఆ సమయంలో ప్రజల ముఖాల్లో కనిపించిన ఆనందమే తనకు జీవితంలో అత్యంత సంతోషకరం అని, వాళ్ల ఆనందం తనకు రాజకీయ పదవికన్నా పెద్ద బహుమతి' అని గర్వంగా చెప్పుకుంటారు పద్మ ప్రసాద్.



## బాధలు తెలిసినవాళ్లే నాయకులు కావాలి

పద్మ ప్రసాద్ ఒక మాట స్పష్టంగా చెబుతారు. 'ధనవంతులను ఎన్నుకుంటే వాళ్లు ధనవంతుల్లాగే ఉంటారు. వాళ్ల గడీల నుంచి బయటకు రారు. కానీ, ప్రజల బాధలు తెలిసిన వాళ్లను ఎన్నుకుంటే పరిష్కారం దొరుకుతుంది' అంటారు. అనడమే కాదు.. ఆయన నమ్మకం కూడా. మొదటినుంచీ ప్రజలతోనే మమేకమవుతున్న, సమస్యల పరిష్కారంలో చొరవ చూపుతున్న వాళ్లే.. తన ఓటర్లకు సమస్యలు ఎదురైతే ఇంటికి వచ్చి మరీ వాళ్ల సమస్యలు తీర్చగలుగుతారు.' అని అంటారు. అంతేకాదు.. 'నాయకుడు గేట్ల దగ్గర నిలబడి.. సేవకుడు గేటు తీయాలని ఎదురు చూడకూడదు. సమస్య ఉన్న ఇంటికే నాయకుడు రావాలి. అది తనే కావాలి...' అంటారు. మొదటినుంచీ తన నాయకత్వ లక్షణం, రాజకీయ తత్వం కూడా అదే.

### సాఫ్ట్‌వేర్ ఏరియాలో పద్మ ప్రసాద్ అజెండా

నిజాంపేట, బాచుపల్లి, మియాపూర్ పరిసర ప్రాంతాల్లో అత్యధికంగా నివసించేవాళ్లు సాఫ్ట్వేర్ ఉద్యోగులే. వాళ్లు పెన్షన్ అడగరు, రేషన్ అడగరు. వాళ్లకు కావాల్సింది కనీస మౌలిక వసతులు. వాళ్ల డిమాండ్ కూడా అదే. మంచి రోడ్లు, దుర్గంధం లేని డ్రైనేజీలు, సరిగ్గా పనిచేసే స్ట్రీట్ లైట్లు, ట్రాఫిక్ సమస్యలు లేని మార్గాలు, స్వచ్ఛమైన తాగు నీరు. కానీ, ప్రస్తుతం ఉన్న పరిస్థితి ఏంటి? రోడ్లమీద ప్రతి 100 మీటర్లకు నాలుగు గుంతలు, నిత్యం ఏదో ఓ కాలనీలో, ఏదో ఓ రోడ్డుమీద పొంగిపొర్లే డ్రైనేజీలు, చిన్నపాటి వర్షం వస్తే చాలు.. మునిగిపోయే కాలనీలు, స్ట్రీట్ లైట్లు లేక తరచూ రోడ్డు ప్రమాదాలు, దోమల వల్ల డెంగ్యూ వంటి ప్రమాదకర పరిస్థితులు. ఏదో ప్రస్తావించడం కాదు. ఇలాంటి పరిస్థితులతో తలెత్తిన పరిణామాలు, అనుభవాలు కూడా ఉన్నాయి. బాచుపల్లి, నిజాంపేట పరిసరాల్లో రోడ్ల కారణంగా ప్రాణాలు కోల్పోయిన ఘటనలు ఆయనను తీవ్రంగా కదిలించాయి. బాచుపల్లిలో రోడ్డుమీద బైక్ స్లిప్ అయి బస్సు కింద పడి స్కూల్ పిల్లలు మరణించిన విషాదం, నిజాంపేటలో పలు రోడ్డు ప్రమాదాల్లో చేతులు, కాళ్లు విరిగిన



సంఘటనలు వంటివి గుర్తు చేసుకొని బాధపడిపోతారు పద్మ ప్రసాద్. వీటన్నింటికీ చెక్ పెట్టాలంటే ప్రశ్నించే తత్వం కావాలంటారు. ఈపరిస్థితులు మారాలంటే ప్రజల మధ్య నుంచే నాయకుడు రావాలంటారు. అది తానే అవుతానని ధీమాగా చెబుతారు.








# పర్యావరణం, సంస్కృతి, ఆధ్యాత్మికతపైనా మక్కువ

## విద్య, ఆరోగ్యం తన రెండు కళ్లు

గడిచిన 13 ఏళ్లుగా సుమారు 15 మంది అనాథ పిల్లలకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నారు పద్మప్రసాద్. ఇంటి పెద్ద తండ్రి లేని వాళ్లు, అనాథలు, కరోనా సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల చదువు ఆగిపోకూడదన్న లక్ష్యంతో అలాంటి వాళ్లను చేరదీసి నెలనెలా ఆదుకుంటున్నారాయన. కారణమేదైనా సరే.. విధి వక్రించినా సరే...'చిన్నారుల చదువు మధ్యలోనే ఆగకూడదు.. అదే నా లక్ష్యం.' అని చెబుతూంటారు పద్మ ప్రసాద్. ఇక, ప్రజల ఆరోగ్యంపైనా పద్మ ప్రసాద్ ఎంతగానో కేర్ తీసుకుంటారు. అవసరమైన సమయంలో వైద్య సహాయం చేయడం వాళ్లకు ప్రాణదానంతో సమానమంటారు. అందుకే.. తరచూ బ్లడ్ క్యాంపులు, హెల్త్ క్యాంపులు వంటివి నిర్వహిస్తారు. అవకాశం ఉన్నవాళ్లకు వైద్య చికిత్సకు అవసరమయ్యే డబ్బులను సీఎం సహాయ నిధి ద్వారా ఇప్పించేందుకు తగిన సహాయం చేస్తారు. ఇదే కాదు.. ఎవరైనా పేదలు చనిపోతే, ఆ కుటుంబానికి స్తోమత లేకపోతే అంత్యక్రియలకు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందిస్తారు. ఇవన్నీ పద్మ ప్రసాద్ సేవా జీవితంలో ఒక భాగం. వీటికి తోడు.. వృద్ధాశ్రమాల్లో బియ్యం, భోజనం, పండ్లు, మందులు, దుప్పట్లు పంపిణీ చేస్తుంటారు. అంతే కాకుండా వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులు సేదతీరేందుకు 100 బెంచీలు, టేబుళ్లు ఏర్పాటు చేయడం మనసున్న ఆయన మానవత్వానికి నిదర్శనం. ఇవన్నీ గమనిస్తే.. సేవ అనేది ఆయన పేరుకోసమో, ప్రాపకం కోసమో చేస్తున్నది కాదు.. పద్మ ప్రసాద్ జీవిత శైలి అని చెప్పొచ్చు.



కేవలం సమస్యలు పరిష్కరించడం, ప్రజా సేవ చేయడంతోనే సరిపెట్టుకోవడం లేదు పద్మప్రసాద్. పర్యావరణ కార్యక్రమాలు, సాంస్కృతిక ఉత్సవాలు, ఆధ్యాత్మిక సేవలోనూతరిస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపుతో ప్రతి ఇంటికీ రెండు మొక్కలు చొప్పున పంపిణీ చేశారు. 'ఒక ఇంట్లో ఒక చిన్నారి ఉంటే రెండు మొక్కలు నాటాలి' అన్న నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. అలా.. దాదాపు 10,000 మొక్కలు పంపిణీ చేయడం ఒక రికార్డు.ఇక, వినాయక చవితికి కూడా పర్యావరణంపై అందరిలోనూ అవగాహన పెంపొందిస్తారు. చెప్పడమే కాదు..



వినాయక చవితి వచ్చిందంటే చాలు.. ప్రతి ఇంటికి మట్టి వినాయక విగ్రహాలు స్వయంగా అందజేస్తారు. ఇలా.. ప్రతి సంవత్సరం సుమారు 5000 విగ్రహాలను పద్మ ప్రసాద్ పంపిణీ చేస్తారు. కార్తీక మాసంలో ప్రతియేటా అయ్యప్ప స్వామి పడిపూజ నిర్వహించడం ఆనవాయితీగా పెట్టుకున్నారు పద్మప్రసాద్. గడిచిన 9 సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమం నిర్వహించి.. అయ్యప్ప స్వామి మాల ధారులందరినీ ఆహ్వానించి ఆతిథ్యం అందిస్తారు.



అంతేకాదు.. ప్రతియేటా కార్తీక వనభోజనాల విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుంటారు. ప్రధానంగా కాపు కమ్యూనిటీ ఐక్యత కోసం ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా ఈ వేడుక నిర్వహిస్తారు. ఈ వనభోజనాలకు సుమారు 10 వేల మందితో మహోత్సవం జరుగుతుంది.
















# అయోధ్య అక్షింతలు

# ప్రతి ఇంటికీ శ్రీరాముని ఆశీస్సులు

2024లో అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా అక్కడి నుంచి తెప్పించిన బాలరాముడి అక్షింతలను ప్రతి ఇంటికీ భక్తి శ్రద్ధలతో పంపిణీ చేశారు. ఇది కూడా పద్మ ప్రసాద్కు ప్రజలతో ఉన్న అనుబంధానికి, ఆధ్యాత్మిక బంధానికి ప్రతీక.

## ప్రజాసేవ నుంచి ప్రతినిధిగా...

త్వరలో జరగబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నిజాంపేట డివిజన్ నుంచి కార్పొరేటర్గా పోటీ చేయాలన్నది పద్మ ప్రసాద్ లక్ష్యం, స్పష్టమైన నిర్ణయం కూడా. భారతీయ జనతా పార్టీ నాయకత్వం ప్రోత్సాహంతో ఆయన ముందుకు వెళ్తున్నారు. తాను గెలిస్తే మౌలిక వసతులకే మొదటి ప్రాధాన్యత అని స్పష్టంగా చెబుతున్నారు. మూడు దశాబ్దాలుగా సాగుతున్న తన ప్రజా సేవ ప్రయాణం.. ప్రతినిధిగా ప్రాతినిథ్యం వహించడం వైపు అడుగులు వేస్తోందని అంటారు. కార్పొరేటర్గా గెలిస్తే ఇప్పుడు చేస్తున్న సేవకు అదనపు బలం తోడవుతుందని విశ్వాసంతో చెబుతున్నారు. అధికారంలో ఉంటే ప్రభుత్వ నిధులు వస్తాయని, మౌలిక వసతులు మెరుగు పడతాయని, సదుపాయాల కోసం అధికారులను అర్థించడం కాకుండా.. ఆదేశించి పనులు చేసుకోగలుగుతామని పద్మ ప్రసాద్ అంటున్నారు. ప్రజల ఆశీర్వాదంతో తాను కార్పొరేటర్ అయితే.. ప్రభుత్వం ఇచ్చే ప్రతి రూపాయి ప్రజలకు చేరేలా చూస్తానని స్పష్టమైన హామీ ఇస్తున్నారు. స్థానికులకు అవసరమైన మౌలిక వసతులే తన మొదటి ప్రాధాన్యత అని ప్రకటిస్తున్నారు. ఇక, ప్రాంతీయ విద్వేషాల గురించి చెబుతూ.. ఆంధ్ర - తెలంగాణ మధ్య ద్వేషం అనేది అపోహ మాత్రమే అంటారు పద్మప్రసాద్. ప్రాంతీయ విద్వేషాలు అసలు ఇక్కడ కనిపించవని చెబతారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలంలో మాటలు పక్కన బెడితే.. తాను ఇక్కడ 30 ఏళ్లుగా హ్యాపీగా జీవిస్తున్నానని నిశ్చయంగా చెబుతారు.

### పదవి తాత్కాలికం - సేవ శాశ్వతం

పదవి తనకోసం కాదని, ప్రజల కోసమని పద్మ ప్రసాద్ చెబుతున్నారు. ఎందుకంటే.. తాను చేస్తున్న సేవకు అదనపు బలం చేకూరుతుందంటున్నారు. పదవి ఐదేళ్లు, లేదంటే పదేళ్లు మరీ ఆదరిస్తే పదిహేనేళ్లు ఉంటుందని, కానీ, ప్రజా సేవ వల్ల వచ్చిన ఆశీర్వాదం జీవితాంతం ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. పద్మ ప్రసాద్ జీవనం ఒక రాజకీయ నాయకుడి గాథ కాదు.. ఒక సాధారణ మనిషి అసాధారణ ప్రయాణం. గ్రామం నుంచి నగరం వరకూ... 800 రూపాయల జీతం నుంచి సేవా తత్పరుడిగా ఎదిగిన స్థాయివరకూ.. ప్రతి దశలో ఆయన తన సంకల్ప బలాన్ని నమ్ముకున్నారు. వ్యాపారిగా మొదలై, సేవకుడిగా ఎదిగి, నాయకుడిగా నిలవాలని సిద్ధమవుతున్న పద్మ ప్రసాద్.. నిజాంపేట రాజకీయాల్లో కొత్త అధ్యాయం రాయబోతున్నారు. వచ్చే ఎన్నికలు ఏ ఫలితం ఇచ్చినా.. నిజాంపేట ప్రజల జీవితాల్లో మాత్రం పద్మ ప్రసాద్ చెరగని స్థానం సంపాదించుకున్నారు.







అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405










